Regd. No. H. RN. 68

16 పేజీలు 75 పైసలు

20-8-1982 శుక్రవారం

రామా స్టీల్ ట్రేడర్స్
[హెరాల్ పేల్ ఇనుప వ్యాపారులు]
సిమ్లా హెూటల్ వద్ద-నెల్లూరు-3
ఫోన్: 5717, 5108, రెసి: 4214
మావద్ద కార్ స్టీల్ రౌండ్లు, యాంగిల్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుప సామానులు హెరాల్ పేల్‌గా వరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి.


# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 33


Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు ప్రాంసరీనోట్లు, రై సెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.
Rtn. డి. వి. హరిబాబు,
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
Phone : 3649

# డి సి సి ల జాబితాకు ఇంత రాద్ధాంతమా?

వర్యత్వమునేది లేకుండా, ఎన్నికలు అవసరలేకుండా, కాంగ్రెస్ సంఘాలను దగ్గర్నుంచిపర్యంతం నామినేషన ద్వారా భర్తీ చేస్తూ రావడమే అప్రజాస్వామికం. అటువంటిది ఆ నామినేషన్లలో కూడా మాటలు కుదరక, వొద్దిక లేక, ఏనాటికీ ఒక నిర్ణయం జరక్కపోవడం, నియామకాలు వాయిదా పడుతుండడం కంటే నామోషీ ఏముంటుంది?

మన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారం నెలల తరబడి నానుతూవుంది. పి సి సి ప్రెసిడెంటుగా కోనసీమ, దానును తెచ్చారు. కాని పి సి సి కార్యవర్గాన్ని కాని, డి సి సి అధ్యక్షుల కార్యవర్గాలను కాని నియమించలేకపోతున్నారు. ముఖ్యమంత్రికి పి సి సి అధ్యక్షునికి పరిపడక కొన్ని మాసాలు గడచిపోయాయి. తర్వాత తొమ్మిది మంది సభ్యులతో అన్ని ముఠాలకు ప్రాతినిధ్యంగా ఒక సంఘం నియమించబడింది. ఆ సంఘం ఏడతెగకుండా సమావేశాలు జరిపి, ఆఖరుకు మొన్నొక జాబితా తయారు చేసిందట. దాన్ని ఎత్తుకొని పి సి సి అధ్యక్షుడు దాస్ అగ్రనాయకుల ఆమోదానికి ఢిల్లీకిపోయి వున్నాడు. ఆ జాబితాలు పరిశీలించి ఒకే

—కారవ 6 వ పేజీలో

## జనార్ధన రెడ్డి నెల్లూరు వచ్చాడా?

రెవిన్యూ మంత్రి శ్రీ జనార్ధన రెడ్డి గారు నస్సా సమావేశాలు ఎగగొట్టి, నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్నాడని: 19 తేదీ తన

—కారవ 6వ పేజీలో



... నెల్లూరులో జరిగిన సర్దార్ గౌతు లచ్చన్న 73 వ జన్మదినోత్సవ సభలో లచ్చన్నకు లోక్‌దళ్ నాయకుడు జార్జ్ ఫెర్నాండెజ్ అభినందన సంచిక సందర్శిస్తున్నారు.
(వివరాలు 3 వ పేజీలో)


## గొప్ప అవకాశము

త్వర పడండి — కొద్ది నెలలు మాత్రమే

నన్దిని ఫైనాన్షియర్సు (Regd) వారి
అధిక లాభసాటి

### ఫిక్సెడ్ డిపాజిట్ పథకము

మీరు మావద్ద (F. D.) ఫిక్సెడ్ డిపాజిట్ చేసిన 54 నెలలకు (4 సం॥ 6 నెలలు) మీ డిపాజిట్ మొత్తమునకు రెట్టింపు మొత్తము లభించును.

- వివరము -

| | F. D. | 54 నెలలు తదుపరి మీకు వచ్చునది. |
|---|---|---|
| Rs | 500-00 | 1000-00 |
| .. | 1000-00 | 2000-00 |
| .. | 5000-00 | 10000-00 |
| .. | 10000-00 | 20000-00 |

## నన్దిని ఫైనాన్షియర్సు

5/501 బి, శ్రీరంగరాజపురం - రేబాలవారివీధి
నెల్లూరు - ఫోన్: 3283


— భాగస్తులు —

బెమ్మ వెంకటరమణయ్య ఫోన్: 3283 రాతికింద అచ్చయ్య ఫోన్: 5218
R. V. రత్నం ఫోన్: 3318, మండూరు వెంకటకృష్ణయ్య ఫోన్: 3484
కె. వి. చలమయ్య ఫోన్: 3486 మానె సాయిబాబ్ ఫోన్: 5148
కామిశెట్టి వెంకట కృష్ణారావు ఫోన్: 5691

మా ఫైనాన్షియర్స్‌లో జరుగుచున్న మంత్లి సేవింగ్ స్కీములో 16—8—82 తేదీన జరిగిన 13 డ్రా లో బంపర్ బహుమతి రూ. 1000/- పి. ద్రాక్షాయణి నెల్లూరు గారికి లభించినది.



## వనితాలోకంలో 'ఉషో'దయం!




తే 21-8-82 ది
ప్రారంభం

ఉష
కుట్టు మిషన్లు,
ఫ్యాన్లు
ఇతర గృహోపకరణముల
ప్రత్యేక షోరూం

బాబు & బాబు
ఏజెన్సీస్
(రాధ థియేటర్ ఎదుట)
జొన్నలగడ్డవారివీధి, నెల్లూరు.

మీ ఇల్లాలంటే
మీ కెంత ప్రేమో
మీ ఇల్లాలికి
మా "ఉష" అన్నా
అంత అభిమానం!
భారతీయ వనితకు
ఉష ఉత్పత్తులకు
యాభయ్యేళ్ళ అనుబంధం ఇది!
అందుకే సగర్వంగా చెప్తున్నాము-
నెల్లూరు వనితా లోకంలో
ఉషోదయమైందని!
ఒకసారి విచ్చేయండి.
ఆ వెలుగులు చవిచూడండి!

# రద్దుచేయాలి!

రైతులు తాము పండించిన ధాన్యాన్ని మద్రాసువంటి ఇతరరాష్ట్రాలకు తీసుకపోయి అమ్ముకోవడానికి పర్మిట్ పద్ధతి ప్రవేశపెట్టబడింది. నెల్లూరు రైతాంగము, నాయకులు చేసిన అభ్యర్థన ఆందోళనమీదట ఈ సౌకర్యం కల్గించబడింది. కాని రైతులలాభానికి ఉద్దేశించిన ఈపద్ధతి అధికారులకు అతనికి వర్తకదారులకైనా, ఉద్యోగులకు లాభదాయకంగా పరిణమించిందా అనిపిస్తుంది.

రైతు ధాన్యంపర్మిట్ తీసుకోవాలంటే ఎంతో తతంగంవుంది. తాసిల్దారుకు దరఖాస్తు పెట్టుకోవాలి; ఆ దరఖాస్తులో పట్టాదారు పాసుపుస్తకం జతచేయాలి; దానిమీద కరణం స్టేట్‌మెంటు, రెవిన్యూ ఇన్‌స్పెక్టరు రిపోర్టులుండాలి; ధాన్యం తీసుకపోయే రైతు, లేక అతని ప్రతినిధి ఫోటో జతచేయాలి. ఇంత తతంగం జరిగినతర్వాత, ఈపరమపద సోపానపటాన్ని దాటినతర్వాత క్రిందినుండి పైవరకు ఆశించువారికి ముడుపులు చెల్లించుకున్నతర్వాత, రైతు తలప్రాణం తోకకొచ్చినతర్వాత పర్మిట్ చేతికొస్తుంది.

రైతుకష్టం అంతటితో తీరదు. ఆపర్మిట్‌మీద ధాన్యాన్ని వ్యాపారమునకు అమ్మి, రైతుగాని అతని ప్రతినిధిగాని అలారీలో పోయి గమ్యస్థానం చేర్చాలి తిరిగిరావాలి. దారిలో అడుగడుగునా ఎన్నో అడ్డంకులు; ఎందరికో నజరానాలు; ఎంతో డబ్బు వెచ్చు! అధికారులు ఓ లైసెన్సుగలవారు కూడా చేసుకొనేకంటే తయారై, వసూలుకు అక్షేపణలతో డబ్బు గుంజ డానికి తయారయ్యారనేమాట వినబడుతున్నది. ఈ విధంగా రైతు ఒక పర్మిట్‌కు మూడునాలుగు వందల రూపాయలు లంచాలక్రింద తగలేసు కోవడమేకాకుండా, ఒక నేరస్తుడుగా అందరిముందు చేతులుకట్టుకొని నిలబడవలసివస్తున్నది.

ఇంతశ్రమపడి, ఇంతఖర్చుపెట్టు కున్నదానికి రైతుకేమైనా గిట్టుబాటు ధర లభిస్తున్నదా అంటే అదేమీ లేదు. మద్రాసులో నెల్లూరు ధాన్యా

**జనాక్షరైతు**

నికి గిరాకి తగ్గిపోయింది. కడపవంటి ఇతర ప్రాంతాలనుండి కొనేవాళ్ళు రావడంలేదు. 1981 ఆగస్టులో మొలగొలుకు పుట్టి రూ. 1500; బి. ఆర్. 20-రూ. 1450; 2508 రూ 1400 లు ధరవుండే; ఈసంవత్సరం వరుసగా, ఆ రకాలు రూ. 1370, రూ. 1200 లు, రూ. 1100 లు మాత్రమేవున్నాయి. ఈ పీరాలోనుండ 2508 రకాన్ని తీసుకుంటే గతసంవత్సరంకంటే ఈ సంవత్సరం పుట్టి (8½ క్వింటాళ్ళ)కి రూ. 300 లు తక్కువ!

వ్యవసాయ ఖర్చులు పెరిగిపోయాయి. వేసవిలో ఫిల్టర్ పాయింట్ల క్రింద పాగుచేయడమంటే, ఎకరాకు కనీసం రూ 1500లు ఖర్చవుతుంది. నాలుగు మాసాలపాటు రాత్రింబవళ్లు రైతుపడేశ్రమకు విలువ కట్టడంలేదు. ఇంత ఖర్చుపెట్టి, కష్టపడే రైతుకు ఈధరలో ఏమిమిగులుతుంది? ఈ సంవత్సరం మరీ గడ్డుగావుంది. వర్షంలేదు: పెన్నకు ప్రవాహంలేదు; ఫిల్టర్‌పాయింట్లలో కొన్నిచోట్ల అసలు నీళ్ళురాకుండా నిల్చిపోతే; మరికొన్ని చోట్ల నగం, పాతిక వస్తున్నాయి. నీటికొరతవల్ల రైతులు సాగుచేసిన విస్తీర్ణంలో కొంతవదిలేసి, కొంత పైరునుమాత్రం కాపాడుకోవలసివస్తున్నది. ఇంతే పెట్టుబడిపెట్టి సాగు చేసినరైతు కొంతపైరును ఎండబెట్టుకుంటున్నారు; మిగిలినపైరుకూ పూర్తి ఫలితాన్ని పొందలేకపోతున్నారన్న మాట అటువంటిరైతుకు ఈతక్కువ ధర. ఈ నష్టం ఎంతక్రుంగదీస్తుందో ఆలోచించండి!

ఈవస్థానికి కష్టానికితోడు పర్మిట్ల పేరుతో అతనిగొంతుకుపుచ్చులిగిస్తే, అతనిని అందరికీ లోకువచేస్తే, తన కష్టఫలితాన్ని తనుస్వేచ్ఛగా అమ్ముకోకుండా నిర్బంధాలు విధిస్తే ఎవరేవుడికి చెప్పుకోవాలి? ఏమిచేయాలి? రైతును ఈవిధంగా హింసపెట్టడం, వేపుకతినడం ధాన్యంకాదు ధాన్యానికి కొరతలేదు; నిల్వలు పుష్కలంగా వున్నాయి దొంగరవాణా జరిగినా లోటురానంత బాగావున్నది పరిస్థితి. అటువంటప్పుడు ఉద్యోగులు, అధికార్లు, దళార్లుబ్రతకడానికి, దోచుకతినడానికి తప్ప ఈ దిక్కుమాలిన పర్మిట్‌పద్ధతిఎందుకు? దాన్ని వెంటనే రద్దుచేసి స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం కల్గించవలసిందిగా కోరుతున్నాము.

# ★ ★ జనవాణి

## ఇప్పుడైనా శిస్తువసూలు?

రైతులంటే ప్రభుత్వానికి మరీఅలుసైపోయింది. రైతువాటపట్టించడం అధికార్లకు వినోదంగా వున్నట్లుంది. లేకుంటే యిప్పుడేమిటిశిస్తువసూళ్ళు?

మల్లాం ఫిర్కాలోని మల్లాం, కోగిలి, తాడిమేడు, నార్తుకత్తూరు, దొల్లూరు, బురదగాలి కొత్తపాలెం, అరూరు, రంగనాథపురం, పిల్లమూరు వగైరా గ్రామాలలో మంచినీళ్ళ ఎక్కక గ్రామస్తులు కటకటలాడిపోతున్నారు. వీళ్ళుకుంత నెత్తినపెట్టుకొని మైళ్ళకొద్దీ నడిచి గొంతు తడుపుకోగల్గుతున్నారు. పరోక్షప్రక్క ధాన్యానికి ధరలేక, వ్యాపారస్తుల దోపిడీకి తలవొగ్గి కూటికోళ్ళకు తెగనమ్ముకోవలసిన దుస్థితిలో రైతులు అల్లాడిపోతున్నారు.

ఈ విషమ పరిస్థితిలో గ్రామాలకు నీటిసౌకర్యంకల్పించి, రైతుకు గిట్టుబాటుధర లభింపచేయాల్సిన ప్రభుత్వం, రైతులను శిస్తుకట్టమని వేధిస్తున్నది. రెవిన్యూ అధికారులు రోజూ జీపులమీద వచ్చి ఊళ్లమీదపడి రైతులను దౌర్జన్యం చేస్తున్నారు; దబాయిస్తున్నారు. అసలు ఆగస్టునెలలో శిస్తువసూలు ఎప్పుడూలేదు.

అధికార్లకు తోచినప్పుడల్లా రైతులను శిస్తుకట్టమని వేధించడం అన్యాయం నోరులేనివాడనేకదా ఈ అలుసు. కానీ, ఇదే దౌర్జన్యం కొనసాగితే రైతుకూడా తిరగబడతాడని హెచ్చరిస్తున్నాము.

కోగిలి —ఎస్. రాఘవేంద్రరావు వర్కింగ్.

## కురుగొండ నీటికటకట

నాలుగువేల జనాభాగల్గిన, నాయుడుపేట సమితిలోని కురుగొండ గ్రామం మంచినీటికరువుతో కటకటలాడిపోతున్నది. గ్రామంలో 16 బావులుంటే అన్నీ ఎండిపోయాయి. మంచినీటికోసం రెండుమైళ్ళదూరం నడిచి, కావిళ్లతో తెచ్చుకోవలసివస్తుంది. పేదసాదాలు కూలీనాలీపనులు వదులుకొని నీళ్ళమోతతోనే కాలం గడిపోతున్నది.

ఈ నీటి కటకట ఈనాటిదికాదు. ఇరవయ్యేళ్ళనుంచి ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు పంపాము; ఎందరికో మొరపెట్టుకున్నాము; ఎన్నిఆఫీసులచుట్టూ కాళ్ళరిగేట్టు ప్రదక్షిణాలుచేశాము. కాని మాకు అర్చేవారు, తీర్చేవారు కన్పించడంలేదు. మాగోడు విన్పించుకునేవారుకూడాలేరు. ఎన్నాళ్ళు, ఎన్నేళ్ళు మేమీబాధఅనుభవించాలి? పదీ, పదీ విముగుతెంది గ్రామం తాగేనీరు వలసపోయిందాకామా మొర ఆలకించరా?

కురుగొండ—ఆరణి భక్తవత్సలరెడ్డి ఉపసర్పంచ్.

## సైనిక వితంతువులకు యావజ్జీవ పెన్షను

1964 ముందు సైన్యంలో పనిచేసి, రిటైరైన మాజీసైనికులకు, వారి మరణానంతరం కుటుంబపెన్షను మంజూరైంది. దీనిప్రకారం మరణించిన సైనికుల భార్యలకు యావజ్జీవితం నెలకు రు 50 లు చొప్పున పెన్షనుఇస్తారు. వివరాలు కావలసినవారు ఆగస్టు 31 తేదిలోగా జిల్లా సైనిక్‌బోర్డు కార్యాలయానికి రాయాలి.

నెల్లూరు కెప్టెన్ కె. కె. మూర్తి కార్యదర్శి, జిల్లాసైనిక్‌బోర్డు

శారీరకంగా
మీరు మా మధ్యనలేరు
కాని,
హరిజన సేవారంగంలో
మీరు చేసిన కృషి
జిల్లా నాయకత్వంలో
మీ కొచ్చిన ఖ్యాతి
పార్లమెంటు సభ్యుడుగా
మీరు పొందిన కీర్తి
మీ నిజాయితీ
మీ నిష్కళంకత్వం
మీ నిలకడతనం
ముందుతరాలకు
ఆదర్శంగా నిలుస్తాయి.
మా బోటివారికి
మార్గదర్శకంగా మిగుల్తాయి



'82 ఆగస్టు 25 తేది

## డి. కామాక్షయ్య

అపరకర్మల సందర్భంగా
ఆయన కిదే మా నివాళి!

ఆనం వివేకానందరెడ్డి
వైస్ ఛైర్మెన్
చాట్ల నరసింహరావు
కె. వి. రాఘవరెడ్డి
వై. టి. నాయుడు
డాక్టర్ ఎస్. రామకృష్ణమూర్తి
వై. రామచంద్రయ్యనాయుడు
నార్ల సుబ్బరాయుడు
టి. చినసుబ్బయ్య
ముస్తాక్ అహమ్మద్
పుట్టా బలరామిరెడ్డి
కంచర్ల సుబ్రహ్మణ్యగుప్త
కె. దశరథకుమారి
డి. వెంకటాచలం
కౌన్సిలర్లు
నెల్లూరు మునిసిపాలిటీ.

# అమెరికా పొగడ్తల మర్మమేమిటి?

చుండి జగన్నాథం

మన ప్రధాని అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి వచ్చేటప్పుడు జపాన్ రాజధానిలో దిగినప్పుడు ఆసీమ ప్రధాని, కార్యవాదియై, మన పాలసీలన్నింటినీ బ్రహ్మాండంగా పొగిడినాడు. మన వ్యదేశీ విదేశీ విధానాలు, చైనా-పాక్ సీమలతో మైత్రికై పాటుపడడం, అలీన విధానాన్ని గొప్పగా సాగించడం, దక్షిణాసియా సీమలమధ్య సహకారాన్ని పెంచే పథకాన్ని వేయడం -ఇవన్నీ అమిత ప్రశంస నీయమని ఆయన పల్కినాడు.

మున్ముందు తెలుస్తుంది ఇందులోని మర్మం. జపాన్ సాధించిన ప్రగతి మహా గొప్పది. దానిదెబ్బకు అమెరికాయే తట్టుకోలేకుండావున్నది. చైనా దాని పాయాన్ని పూర్తిగా వినియోగించుకొని తన అభివృద్ధిని ఎక్కువగా సాధించుకోవలెనని తాపత్రయాన్ని వెల్లడిస్తున్నది. ఇదంతా బాగానేవున్నది. కాని, ఇండోనీషియాలో జపాన్ పారిశ్రామిక-వాణిజ్య సంస్థల నడకలు ఆసీమలోని జాతీయవాదులకు ఆందోళనకల్పించినవి. అందువల్ల, మనం జపాన్‌వారితో అధికంగా వ్యవహరించ బోయేటప్పుడు జాగ్రత్తగా వుండడం మంచిది. ప్రస్తుతం ఏశాఖరేవుద్వారా బైలదిల్లా ఇనుము - ముడిఇనుము-జపానుకు పోతున్నది. జపాన్‌ప్రజ్ఞ, పెట్టుబడి నిప్పొ కంపెనీలవంటి సంస్థలద్వారా మనకు లభ్యమవుతున్నది. జపాన్‌పోటీకి ఎవ్వరూ ఆగలేరు. కాని, దానిపరిణామం ఎట్లావుంటుందో వేయికండ్లతో కనిపెట్ట వలసివుంటుందని విషయజ్ఞులహెచ్చరిక!

o o o

మతమంటే మత్తుమందని విశ్వసించే ఎర్రటి సీమలు ప్రపంచశాంతి రక్షణ మహాయజ్ఞంలో అన్నిమతాల, ధర్మప్రచారకుల సహకారాన్ని కొనియాడుతూ ముందుకు సాగిపోతున్నారు. ఇట్లా చేయడానికిగల కారణాలను వివరిస్తూ ఆ సీమల నాయకులు ప్రపంచ ప్రజానీకానికి చేసిన విజ్ఞప్తి సారాంశమిట్లున్నది: "మతమంటే మా అభిప్రాయమెట్టిదో అందరెరుగుదురు. ప్రకృతితో పోరాడే మానవులు అనేక దశలలో, దిశలలో భగవచ్ఛక్తిని ఆరాధించారు. ఇక అది అనవసరమనీ, హేతువాదమే సరియైనదనీ మా అభిప్రాయం. ఐనప్పటికీ మతంలో నమ్మకంగలవారు ప్రపంచానికి శ్రేయస్కరమైన మార్గాలలో ప్రయాణించేటప్పుడు, వారితో కలిసి హృదయపూర్వకంగా శ్రమించడం మా విధి, మా కర్తవ్యం అని మేము భావిస్తున్నాము."

లోగడ జపాన్ కమ్యూనిస్టుపార్టీ నాస్తికత్వం కమ్యూనిస్టుపార్టీ తాత్విక విభాగంలో తప్పనిసరి కావలెనా, అని ప్రశ్నించింది. అసలు ఒక గొప్పసైంటిఫిక్ ఆలోచనను ఒకవ్యక్తి పేరిట ప్రచారం

—తరువాత 8 వ పేజీలో

# పోరాటం లచ్చన్న పర్యాయ పదం!

పోరాటం లచ్చన్న పర్యాయపదం. జనవిషంటువులో గౌతులచ్చన్న అనే మాటకు అర్థం ప్రజాపోరాటం. పోరాటం ఆయన జీవితం, ఆయన నైజం, ఆయన ఊపిరి.

—ఈమాట లచ్చన్న పుట్టినరోజు పండుగవేడుకలో ఎవరూ అనలేదుగాని,

**నెల్లూరులో గౌతు లచ్చన్న 73 వ జన్మదిన అభినందనసభ**

లచ్చన్న యాభయ్యేళ్ల రాజకీయజీవితానికి నిర్వచనం ఈవాక్యం. ఆయన జీవితమంతా పోరాటమే. స్వాతంత్ర్యపోరాటం రైతాంగపోరాటం, రైతుకూలి పోరాటం, వెనుకబడినవర్గాలపోరాటం, ప్రభుత్వంతో పోరాటం, ప్రతిపక్షంతో పోరాటం-72 ఏళ్ళు దాటి మొన్న 16 తేది 73 లో అడుగుపెట్టినా లచ్చన్న తన పోరాటశీలం కోల్పోలేదు, ఆయనలో పోరాటపటిమ మొక్కవోనూలేదు.

ఎక్కడో శ్రీకాకుళంజిల్లా సోంపేట గ్రామంలో పుట్టిపెరిగిన గౌతులచ్చన్న గారి 73 వ జన్మదిన అభినందనసభ 16 తేది నెల్లూరులో జరగడం ఏమంత ఆశ్చర్యమేమీకాదు. ఆంధ్రదేశానికి అద్యంతాలవదగిన శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాలను ఏకంచేసిన ఈ పుట్టినరోజు వేడుక లచ్చన్నగారి 'బహుజన'ప్రియత్వానికి, ప్రజారంజకత్వానికి, శిష్యకోటి అభిమానానికి ఒక చిన్న నిదర్శనంమాత్రమే!

నెల్లూరులో లోకదళ్ ధళ్నాకం శ్రీ ధనెంకుల నరసింహం వాలాపెద్దయెత్తునే తలపెట్టాడు లచ్చన్నగారి 73 వ జన్మదినోత్సవం. కర్పూరీ ఠాకూర్, జార్జి ఫెర్నాండెజ్, తదితర లోకదళ్ నాయకులతోపాటు, ముఖ్యమంత్ర్యాదిగాగల రాష్ట్రమంత్రులను ఆహ్వానించడమేగాక, వారిపేర స్వాగతతోరణాలుకూడా వేలాడగట్టారుకాని, కడకు ఒక్కఫెర్నాండెజ్ మాత్రమే వచ్చాడు. ఐతే ముఖ్యమంత్ర్యాది ముఖ్యులు రాకపోవడంకూడా ఒకవిధంగా మేలేఅయింది, పర్యాటకులవారి దర్శనదశలు, గడబిడలు లేకుండా, నిజమైన అభిమానులతో సభ చక్కగా జరిగింది. పురమందిరం కిటకిటలాడినసభను డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షించారు. యాభయ్యేళ్ళక్రితం కాంగ్రెస్ శిబిరాల్లో చెట్టపట్టాలేసుకొని కార్యకర్తగా పనిచేసిన

—తరువాత 8 వ పేజీలో


# స్వాతంత్ర్యం మనకు అవకాశాన్ని యిచ్చింది




"యావత్తు జాతి కోసం ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని బృహత్తర అభివృద్ధి పథకం లోనికి పక్కాగా అమరేటట్టు రూపొందించటం జరిగింది. వివిధ విభాగాల్లో తక్షణం విశదమైన ఫలితాలు కన్పించేందుకు ఏయే రంగాల్లో ప్రత్యేక కృషి జరపాలో ఆ రంగాలని యిది స్పష్టంగా నిర్దేశిస్తుంది."

విజయవంతంగా అమలు జరపటానికి ప్రతి పౌరుని సహకారం అవసరం

ప్రతి ఒక్కరూ బాగా ఆడితేనే జట్టుకి గెలుపు.

"ఈ కార్యక్రమం మీలో ప్రతి ఒక్కరి కోసం మరియు మనం సేవించి, ప్రేమించి, నిర్మించేందుకు ఉన్నదైన జాతి కోసం ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యటంలో మీరు సంపూర్ణ హృదయంతో సహకరించవలసిందని నేను కోరుతున్నాను."

—ప్రధాన మంత్రి
శ్రీమతి ఇందిరా గాంధి

36వ స్వాతంత్ర్య సంవత్సరం—9వ ఆసియా క్రీడల సంవత్సరం

davp: 82/216



## మా జయంతి మార్కెటింగ్ డివిజన్

గ్రూప్-1 అమరావతి

4వ డ్రా ఫలితములు

రూ. 1000-00లు నగదు బహుమతి విజేత

శ్రీ వి. వెంకటసుబ్బారెడ్డి (సం. నం. 131)

(వెంకన్నపాళెం)

వస్తువుల కొనుగోలుకై ఋణసదుపాయము పొందుటకు

— ఎంపికైన సభ్యులు —

1) స. నం. 22 కుమారి పి. గౌరి
2) .. 165 శ్రీ రాజా మల్లికార్జునరావు
3) .. 151 శ్రీ ఎ. మధుసూదనరావు
4) .. 74 శ్రీ డి. రాధాకృష్ణ
5) .. 200 శ్రీ కె. సుధీర్

హరిణి మార్కెటింగ్ కాంప్లెక్స్
19-C ట్రంక్ రోడ్, నెల్లూరు-524 001
(ఆంధ్రాబ్యాంకు ఎదురుగా)

JHANSI ADVTS. NLR.



Estd : 1978
Grams : "SURE PASS"

Phone : I. T. I. 5569
RESI : 3738

## శ్రీ సర్వోదయ ఐ. టి. ఐ.

(రిజిస్టర్డు)

H. O. దారకాసు :-: నెల్లూరు-524 001

బ్రాంచీలు: ప్రొద్దుటూరు : ఆర్. టి. సి. బస్టాండు ఎదురుగా
కర్నూలు : బి. క్యాంపు ప్రక్కన
అనంతపురం : సి-1. ఇండస్ట్రియల్ ఎస్టేటు

(అన్నీ భారత ప్రభుత్వ అనుమతి పొందినవి)

మా సంస్థలలో ఈ సంవత్సరమునకు సంబంధించిన క్లాసులు ఈ క్రింది తేదీలలో మొదలుపెట్టబడును.

Ist Batch 11-8-82
IInd Batch 23-8-82
IIIrd Batch 6-9-82

విద్యార్థులందరూ వెంటనే చేరవలసినది

# ఇదీ ఇంటింటి రామాయణం!

## నెల్లూరుజిల్లాలో రెండేళ్ళక్రితం 11 వేల ఇళ్ళు మంజూరైతే ఇప్పటికి సగంకూడా పూర్తికాలేదు!

మహా పురుషులమైన మా రా రా శ్రీ ఆం[illegible] ప్రభుత్వం పేదవారలకు ఇళ్ళు కట్టించిస్తామని, బడుగువర్గాలకు కొంత భద్రత కల్పిస్తామని, వారి చీకటి జీవితాలలో యింత వెలుగు ప్రసరింపజేస్తామని ఎన్నాళ్ళనుంచో చెబుతూంది; ఎన్నేళ్ళుగా ఊరవేత [illegible] చూపిస్తూంది! కాగితాల మీద ఎన్నో వేలసంఖ్యలో ఇళ్ళు మంజూరై పోతున్నాయి. పథకాలు తయారైపోతున్నాయి. ఎన్నెన్ని పథకాలు, ఎంతెంత హామీలు!! రకరకాలయిళ్ళు.... నాలుగు వేల రూపాయలతో శాశ్వత గృహాలు కట్టిస్తామన్నారు; సెమీ పర్మనెంట్ ఇళ్ళట- ఒక్కొకటి రు 2500 లట; ఇవి గాక, వెయ్యిరూపాయల ఇళ్ళు- వీటికి పేరేమీ పెట్టినట్లులేదు. బహుశా తాత్కాలిక గృహాలని సర్కారు వారి అభిప్రాయమైవుంటుంది. 'తాత్కాలికం' అంటే ఏమిటయ్యా అంటే, పెద్ద గాలివానో తుఫానో వచ్చిందంటే, ఇక శ్రీమద్రమారమణగోవిందో హరి అయ్యే ఇళ్ళన్నమాట!

ఐతే వరుసగృహపథకాలన్నీ కాగితాల మీద వున్నంత కమ్మగా కనుపించేయింగా కనువిందుగా నేలమీద లేవు. నిజానికి పథకాలు నోరూరించేవేగాని, ఇళ్ళుమాత్రం నోరెండిపోతుంది!

నెల్లూరుజిల్లాలో రెండేళ్ళ క్రితంప్రారంభమైంది ఇంటింటిరామాయణం; ఇప్పటికి సగం ఇళ్ళుకూడా పూర్తికాలేదంటే, ఇక ఈ గృహనిర్మాణ పథకం ఎంత నత్తనడకన సాగుతుందో ఊహించుకోవచ్చు.

1981-82 కి జిల్లాలో 11,243 ఇళ్ళు కట్టించాలని సర్కారువారి సంకల్పం. వాటిలో వెయ్యిరూపాయల ఇళ్ళు 9516; రూ 2500 ఇళ్లు 1727. వెయ్యిరూపాయల ఇళ్ళకు సర్కారువారే డబ్బు దస్కం యిస్తారు; దాంతో కూపాలు వాసాలు కొనుక్కొని ఎవరికి వారు యిల్లుకట్టించుకోవాలి. రు 2500 ల యిళ్ళకు సర్కారువారు వెయ్యిరూపాయలు ఉచితంగా యిస్తారు; మిగతామొత్తం అప్పుగాయిస్తారు. అప్పు నిదానంగా తీర్చుకోవాలి. నాలుగువేల రూపాయల యిళ్ళకు ఉచితంగా రెండువేల రూపాయలు, అప్పుగా రు 1750 లు యిస్తారు; ఇళ్ళు తీసుకొనేవారు షేర్ధనం క్రింద రు 250 లు చెల్లించాలి. ఇవీ పథకాలు, వాటి కథాకమామిషు.

జిల్లాలో ఇప్పటివరకూ ఇళ్ళ మంజూరు మాత్రం జోరుగా జరిగింది; కాని, నిర్మాణం అంతంతమాత్రంగానేవుంది. రెండేళ్ళక్రితం మంజూరైన 11 వేల ఇళ్ళలోగాను ఇప్పటికి పూర్తయినవి యించుమించు 5420. అంటే సగానికన్నా కొంత తక్కువేనన్న మాట

సమితులవారీగా మంజూరైన వెయ్యి రూపాయల యిళ్ళు, వాటిలో ఇప్పటికి పూర్తిఅయినవి- వివరాలు చూడండి-

| సమితి | మంజూరైనవి | పూర్తయినవి |
|---|---|---|
| సూళ్ళూరుపేట | 640 | 210 |
| నాయుడుపేట | 640 | 400 |
| వెంకటగిరి | 565 | 300 |
| గూడూరు | 540 | 100 |
| కోట | 550 | 230 |
| రాపూరు | 610 | 500 |
| పొదలకూరు | 620 | 450 |
| వెంకటాచలం | 610 | 550 |
| ఇందుకూరుపేట | 470 | 300 |
| ఆత్మకూరు | 450 | 350 |
| కోవూరు | 585 | 350 |
| బుచ్చి | 537 | 450 |
| ఉదయగిరి | 560 | 350 |
| వింజమూరు | 780 | 250 |
| కావలి | 850 | 590 |

వెంకటాచలంసమితి ఒక్కటే కాస్త మేలుగావుంది; 610 ఇళ్ళకుగాను 550 యిళ్ళు పూర్తిచేయగల్గింది. పోతే రాపూరు కూడా పర్వాలేదు- 660 కి 500 పూర్తయ్యాయి. కావలిలో 850 కి 590 అయ్యాయి.

ఇళ్ళు పూర్తిచేయడంలోనే కాదు, 1980-81 కేటాయింపులోకూడా లోపం వున్నట్టనిపిస్తూంది. సమితుల అవసరాలను దృష్టిలోపెట్టుకొని ఇళ్ళకేటాయింపు నట్టు కనబడదు; సదుదృష్టితో మంజూరు చేసినట్టూ కనబడదు. కాకపోతే ఆత్మకూరు కోవూరు, బుచ్చి, ఉదయగిరి, వింజమూరు కావలి సమితులకు ఎనిమిదేసి వందలకు పైగా యిళ్ళు మంజూరుచేయడమేమిటి; నాయుడుపేట, వెంకటగిరి, గూడూరు వగైరా సమితులకు తక్కువ కేటాయించడమేమిటి? ఎందుకీ పక్షపాతం?

ఇళ్ళకేటాయింపులోని అసమానతలను ఈ సంవత్సరం తొలగింపజేశారు. 1982-83 లో జిల్లాలోని పదిహేను పంచాయతీసమితులకు ఒక్కొక్కదానికి 303 ఇళ్ళ లెక్కన కేటాయించారు. వెయ్యిరూపాయల యిళ్ళు, రు 2500 ల యిళ్ళుకూడా పరిసమానంగానే మంజూరు చేశారు. 1982-83 లో జిల్లాలో వెయ్యి రూపాయల యిళ్ళు 4545, నాలుగువేల రూపాయల యిళ్ళు 4545 కట్టించాలని పథకం. ఐతే సంవత్సరం యిప్పటికే మూడొంతులభాగం పూర్తికావస్తున్నా, ఇంతదాకా శ్రీరస్తు అని ఒక్కయిల్లుకూడా ప్రారంభించలేదు. మంజూర్లు, కేటాయింపులన్నీ కాగితాలమీదనేకానీ, యింతవరకు కార్యరూపానికి రాలేదు. అసలు నిరుడు మంజూరుచేసిన గృహాలే యింతదాకా పూర్తికాకుంటే, ఇక ఈ సంవత్సరం

—కొరవ 10 పేజీలో




- ఐదేండ్ల క్రితం భీమయ్య తన పొలం నూతి దగ్గర ఐదు మామిడి మొక్కలు నాటాడు. ఈరోజు బాటసారులు చల్లటి నీరు త్రాగి ఆ చెట్ల నీడన విశ్రమించి అతనికి చేతులు జోడిస్తారు. ఇంకా అతని యింట యేడాదికి సరిపడా ఊరగాయ ఉచితంగా లభిస్తున్నది.
- ఇంతకు మించి యింకేమి కావాలి. పుణ్యానికి పుణ్యం పొందండి— పంటకు పంటా అనుభవించండి.
- మన దేశంలో 22.8 శాతం భూమిపై చెట్లున్నవి. దీన్ని 33 శాతం వరకూ పెంచాలి.

వంటచెరుకూ, ఎరువూ, పండ్లూ-పూలకూ చెట్లే నిధులు

ఇంకా ఎక్కువ వివరాలకు ఈ కూపన్ వాడండి.

ఆర్. రామనాథన్,
అసిస్టెంట్ ప్రొడక్షన్ మేనేజర్,
35, హడోస్ రోడ్డు, గ్రౌండ్ ఫ్లోర్,
బ్లాక్ నం. 5. శాస్త్రి భవన్,
మద్రాసు-600 006

కొత్త 20-అంశాల కార్యక్రమం గురించి ఎక్కువ వివరాలు తెలుగు/ఇంగ్లీషు పుస్తకాలు దయచేసి నాకు పంపండి

పేరు ______________
చిరునామా ______________
______________ పిన్‌కోడ్ ______

కొత్త 20 అంశాల కార్యక్రమం

davp 82/193

## రైలుమార్గం

"రసిక్"

ఎరెండు స్టేషన్లమధ్య
ఏ రైలు అందుబాటు వస్తున్నవో
పరులకు తావులేని
వివరాలివిగో అందుకోండి

అగర్భశ్రీమంతుల అమరావతిఎక్స్‌ప్రెస్
కంచంగూడానుండి మంచంగూడాకు
మంచంగూడానుండి కంచంగూడాకు-

విరుపేదల వీరసాలబండి
కష్టాలపాడునుండి నష్టాలపాడుకు
నష్టాలపాడునుండి కష్టాలపాడుకు-

రైతన్నల రైలుబండి
పస్తులూరునుండి కొస్తలూరుకు
కొస్తలూరునుండి పస్తులూరుకు-

వ్యాపారస్తుల గోల్మాల్ ఎక్స్‌ప్రెస్
కత్తినగరునుండి అంధేరీ నగరుకు
అంధేరినగరునుండి కత్తినగరుకు-

కోర్టుల కోరమండల్
వత్తలీమనుండి అంచలదీవికి
అంచలదీవినుండి వత్తలీమకు-

సామాన్యుల జనతాఎక్స్‌ప్రెస్
మాతిపీడునుండి గోతిపాడుకు
గోతిపాడునుండి మాతిపీడుకు-

గుమాస్తాల గూడ్సుబండి
ఆఫీసరుబాదునుండి ఇల్లాలాబాదుకు
ఇల్లాలాబాదునుండి ఆఫీసరుబాదుకు-

నవయువకుల నవజీవన
మూవీలాండునుండి డ్రీమ్‌ల్యాండుకు
డ్రీములాండునుండి మూవీలాండుకు-

రాజకీయాల రాజధానీ ఎక్స్‌ప్రెస్
భాగ్యపురినుండి హస్తిపురికి
హస్తిపురినుండి భాగ్యపురికి-

ఒక గమనిక:
ఒక్క రైలుకు మాత్రం లేదురాక
దానికున్న దొక్కటేపోక
ఆ రైలేమిటంటారూ,
అదే ధరల సూపర్ క్విక్కు
ఇండియానుండి జనమండలానికి
దానిది వన్ వే ట్రాఫిక్కు.

*

## గుణనిధి

కుమారి శశి

హృదయ కవాటాలు రిపేరుకొచ్చాయి
మనసు మందిరానికి ప్రమాదం మొచ్చింది
అక్షుల గవాక్షాల్లోంచి చూస్తున్నాను
విలువైనగుణాలు హరించుకుపోకుండా
తక్షణం దుర్గం నిర్మించుకోకపోతే
రక్షణ తగినంత ఏర్పరచుకోకపోతే
తరగని గుణాలరాశి
పసనున దాచిన పెన్నిధి
మాయమౌతుందేమో?
మంచిగున ఎదిపోతుందేమో?

## అంతర్మధనం

వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్

సముద్రుడులా- పైకి
గంభీరంగా నవ్వుతున్న
సామాన్యుడి గుండెలోతుల్లో
ముద్దులొలికే
ఆశలముత్యాలూ
ఆశయాలరత్నాలూ మెరుస్తున్నాయ్-
అంతేకాదు
బ్రద్దలుకాబోతున్న
ఆవేశం- ఆవేదనం-
అగ్నిపర్వతాలు ఆరుస్తున్నాయ్-

# నెల్లూరు వచ్చేస్తున్నారు విద్యుత్తు

## జనార్ధనరెడ్డి

రాష్ట్ర విద్యుత్ మంత్రి శ్రీ జనార్ధన రెడ్డి రేపు (21 తేది) జిల్లాలో పర్య టిస్తున్నారు. కార్యక్రమ వివరం-

21 ఉదయం వాకాడులో గ్రామీణ ... కు ప్రారంభోత్సవం: తర్వాత రాపూరులో 33 కె వి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన. ఎల్ ఐ సి భవనానికి పునాదిరాయి; విపినపిలో గృహనిర్మాణ పథకానికి శంకుస్థాపన. స్కూలు భవన ప్రారంభోత్సవం; మధ్యాహ్నం నెల్లూరు తాలూకా కోడూరులో 33 కె వి సబ్ స్టేషన్ శంకుస్థాపన; సాయంకాలం గుమ

# కన్నబిడ్డల్ని హత్యచేసిన తల్లి!

బ్రతుకుమీదరోసి ప్రాణం తీసుకోవా లనుకున్నది సూళ్ళూరుపేటవాసి పి. రమ ణమ్మ. తాను చస్తే తనబిడ్డలేమైపోతారో నని అమెలోవిశల్లి ఆక్రందించిందోఏమో; బిడ్డల్ని చంపి, తాను చావాలనుకుంది బిడ్డలు చచ్చారు; తామాత్రం బ్రతికి బయటపడింది.

మొన్న 16 తేది జరిగిన దారుణ సంఘటన రమణమ్మ పార్ట్ ట్రైమ్ జెక్టు ఉద్యోగి పి శ్రీనివాసులు భార్యట వాళ్ల కేవో కుటుంబకలహాలట వాటితో ఆమె విసిగివేసారి, దానికి తన పరిష్కారం కోరుకొన్నట్లుంది. బావిలో దూకబోయి

> సూళ్ళూరుపేట
> సంఘటన

ముందు తన ఇద్దరి బిడ్డల్ని పడేసిందట; తర్వాత తాను దూకిందట. ఆ ... విన్న ఒక టెలిగ్రాఫ్ ఉద్యోగి కేకలువేసి, నలుగురి పోగుచేశాడట. వారిలో ఆర్. దాబు. కె బుజ్జగ్యా సుబ్బస్వామి అనే వారు సాహసించి బావిలో దూకి, మొదట రమణమ్మను వెలికితీశారట తర్వాత పిల్లల్ని కూడా బయటకు తీశారట. అయితే అప్పటికే ఆ పసిప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. తల్లిమాత్రం పోలీసు జైల్లో వేశారు.

ఆ తల్లి హృదయం ఎంత కఠిన పాషాణమో! కాదు: ఎంత అర్భకమో!

పాటి సన్మానం వంటి నెల్లూరు కార్య క్రమాలు.

### శ్రీమతి జయప్రద

మాజీమంత్రిణి, ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకటరాం పత్ని శ్రీమతి జయప్రద కుమారైను కోడలి వివాహ కార్య క్రమంలో 11 తేది నెల్లూరు కువస్తే, దానికి రాజకీయరంగును పులుముతున్నారు కొందరు. విజమే; పెళ్ళికూరు, సుందర రామయ్య, జానకిరాం వంటి ముఖ్యులు ఆమెతో వుండి వుండవచ్చు: వివేకానంద రెడ్డివంటి భక్తులు విందుచేసివుండవచ్చు- అంతమాత్రానికి అమెరాకను రాజకీ యాలకు ముడిపెట్టడం న్యాయంగా వుంటుందా? ఆమె రెవెన్యూమంత్రి వ్యక్తి లేక అందువల్ల జిల్లాలోని ఆయన వ్యతి రేకులు ఆమెచుట్టూ ... గకంలో ...



## మహా మనీషి
## మా సారథి

'జమీన్‌రైతు'కు నలభైఏళ్ల పాటు సారథ్యం వహించి వడి దుడుకులు లేకుండా నడపిన మా సారథి- తూపిలి పార్థసారథి దివి కేగి ఈ రోజుకు మూడేళ్లు నిండింది. ఆయన లేని లోపం అనుక్షణంఅడుగడుగునా అనుభ విస్తూ ఆ మహా మనీషి దివ్య స్మృతికి అంజలి ఘటిస్తున్నాము.

-జ. రై.

లత్వం ఏముంది? జయప్రదగారి రాకలోని రాజకీయ ప్రాధాన్యత అంతవరకేనని మా అభిప్రాయం.

### మరొక వింత

రెండువారాలక్రితంవేమారెడ్డి-ఎన్ వి 'నయోర్క్' వింత చదివారు. ఈ వారం మరొక వింత-వాకాడు వేదికమీద చంద్ర శేఖరరెడ్డి; చంద్రశేఖరరెడ్డి వెంట జనా ర్ధనరెడ్డి- ఒకే వేదికమీద వార్షికగా కూర్చొని నేత్రోత్సవాన్ని. పీసులవిందును గావించబోతున్నారు హేళనగా అంటున్న మాటకాదిది: సంతోషంతో చెప్తున్నదే!

21 తేది ఉదయం 8-30 గంటలకు వాకాడులో గ్రామీణబ్యాంకుకు నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారిచే ప్రారంభోత్సవం; జనార్ధనరెడ్డిగారి ముఖ్యఅతిథ్యం; వేమా రెడ్డి రామచంద్రారెడ్డిగారి రిజుసంపన్న

ఓరేపల్లి, ప్రకాశరావుగారల ప్రసంగం; కలెక్టరు మజాతారావుగారి అగ్రాసనాధి పత్యం ఇదీసంగతి!

మొదటివింతను చదివినవారు దాని పర్యవసానమే ఈ వింత అని అనుమా నించారు; ఇందులో రాజకీయం వుండితీరా లని భావించారు; దీన్ని విమాశ్న పరి ణామంగా పరిగణించారు కాని విచారిస్తే ఒకేవేదికమీద వీరిద్దరి కలయిక యాదృ చ్ఛికమేకాని, ఉద్దేశపూర్వకమైనది కాదని తేలింది. పివా కిని గ్రామీణబ్యాంక్ ఛైర్మన్ శ్రీ సత్య నారాయణ. సమితి అధ్యక్షుడు కాబట్టి ఎన్. సి ని ప్రారంభోత్సవానికి పిలి చారు; జిల్లామంత్రి కాబట్టి, వాకాడు వ్యవస్థాపకుడు కాబట్టి, జనార్ధనరెడ్డిగార్ని

—తరువాయి 6వ పేజీలో


చదివిన, చదువుచున్న విద్యార్థుల నడిగి

శిక్షణ బాగుందంటేనే చేరండి!

ESTD: 1977 PHONE: 5294

## శ్రీ రవి కళాశాల

మూలపేట - నెల్లూరు-3

7 నుండి 10, ఇంటర్ (అన్ని గ్రూపులు), బి. ఏ., బి. కాం., తరగతులకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును

B. A., / B. Com., / ఆంధ్రా యూనివర్శిటీచే నిర్వహించ బడు ENTRANCE పరీక్షలకు ORAL & POSTAL శిక్షణ క్లాసులు ప్రారంభమైనవి.

C N RAO, B. COM, B. L (A. C. S)
PRINCIPAL.



## విజయోస్తు!

ఉషా

కుట్టు మిషన్లు
ఇతర ఉత్పత్తుల
ప్రత్యేక షో రూం

## బాబు & బాబు ఏజన్సీస్

(రాధా థియేటర్ ఎదుట)
జొన్నలగడ్డవారివీధి, నెల్లూరు.

ప్రారంభోత్సవ సందర్భంగా
మా హార్దిక విజయాకాంక్షలు!

సాయినాథ్ ఆటో కంపెనీ
ట్రంకురోడ్డు : : నెల్లూరు
ఫోన్ : 5078.



## అమ్మబడును

సంతపేటలోని విజయగోపాలపురం (R S R High School Main Gate ఎదురు సందు)లోని రామకృష్ణ వస్త్రాల షిల్లుకు ఎదురుగా గల 44 అంకణముల స్థలము, దానిలో వేసిన రెండు పెంకుటిల్లు అమ్మబడును.

క్రింది అడ్రసుకు సంప్రదించండి.
Dr. SRK COLLEGE OF COMMERCE
Karnala Street (opp Town Hall)
Nellore-1. Phone : 5199



## A New Sprout of Hope

We Herald An Avenue of Hope to Intellectuals

For the Students who want to mould their career PROFESSIONALLY AND UNEMPLOYED Lot!

## Simhapuri Study Circle

Institute of Professional Studies and Competative Examinations

An Expertise Circle of Professionals and Skilled Lecturers PROUDLY Announces the Following Courses:

A. C. S., C. A.; I. C. W. A. I., M B. A., M. Com., M. A., B. Com., B. A,, & C. A. I. I. B. Etc.,

Will be available from 23rd Aug. 1982.

You can also have the immediate opportunity of Coaching for the following competative Examinations:

1. S. B. I. CLERKS (1285 POSTS)
2. General Insurance Corporation A. A. O's (150 Posts)
3. STAFF SELECTION COMMISSION

Contact & Reserve your Seat :

SIMHAPURI STUDY CIRCLE
16/2032 Vedamvari Agraharam
Near Vijayamahal
NELLORE-524 001.

# కట్నం కొరకు కిరాతకం!

కట్నకొన్న కార్యము కట్నంకోసం, కడగండ్ల పాల్జేసి పుస్తెకట్టిన సుహాస్తి వెంకట్రామయ్య వీనోలిపగాక చింటారా?

కంచి వెంకట్రామయ్యకు రేణుకతో ఏడేళ్ళ క్రితం అగ్నిసాక్షిగా వివాహమైంది. పెళ్ళితంతులో పురోహితులవారు వెంకట్రామయ్యచేత "పాణిగ్రహమి"



రేణుక

వగైరా మంత్రాలన్నీ శాస్త్రోక్తంగా పలికించి, తాళి గట్టించారు. పెళ్లి ఊరేగ జరగకేదుట్టాలుగునేల రకరూపాయలు, 13 వవర్ల బంగారు కట్నంగా తీసుకొని తాళిగట్టాడు వెంకట్రామయ్య.

వెంకట్రామయ్య కలెక్టరాఫీసులో టైపిస్ట్‌గా పనిచేవాడట. అతని కాపురం కొరడావీధిలో, రేణుక పత్తేవారిపేటకు చెందిన సాదా ఆదిశేషయ్య కుమార్తె. పెళ్ళయినతర్వాత వాలుగైదేళ్ళు అలు మగలు ఒద్దిగ్గా కాపురంచేశారట. తర్వాత మొదలైంది అత్తింటి కంతలు వేగిపట్టావచ్చాయి. అప్పట్నుంచి ఆమెను పుట్టింటికి తరముతూ, మధ్యవర్తులజోక్యంతో మళ్ళీరావివ్వటం అట్లా జరుగుతుండేదట.

ఒకసారి రేణుక అమ్మగారింటికి వెళ్ళినప్పుడు, తను ఉంచ్చోంచి జను వవర్ల నగలు దొంగలించుకుపోయిందని భర్త వెంకట్రామయ్య, అతని తండ్రి వెంకటేశ్వర్లు, తల్లి పగైరాలు పోలీస్ ఫిర్యాదు చేశారట. దానిమీదట విచారణ, కోర్టులో కేసు- ఇదంతా జరిగి, కేసు కొట్టేసిన తర్వాత, మళ్ళీ మధ్యవర్తుల ప్రమేయంతో ఫిబ్రవరి 24 తేదిన రేణు అత్తవారింటికి వెళ్ళింది.

ఇక అప్పట్నుంచి చిత్రహింస ప్రారంభమైంది. రేణుకకు అన్నం పెట్టేవారుకాదట. అత్త, ఆ బిడ్డ దేవంగా కొట్టేవాళ్ళట. పనేదిరూపాయలు కట్నమైనా తీసుకరా, లేక నాకుబంగారం వృత్తైనా రాసివ్వమని వెంకట్రామయ్య బలవంతం చేశాడట. అందుకామె ఒప్పుకోనకపోవడంతో హింసించటం మరీ ఎక్కువైనట్టుంది. ఆ రవ్వలు రాసిళ్ళకు యిరుగుపొరుగువాళ్ళు మందలించటంతో, రేణుకను యింటి వెనుక ఒకగదిలో బంధించి, అక్కడ్నుంచి కదలనివ్వకుండాచేశారట. ఆయింటి మిద్దె మీద కొడుగుకున్నవారు, రేణుక దుస్థితికి జాలిపడి, మిద్దెమీదనుంచి తాడు గట్టి అన్నం అందజేసేవారట: ఆవిధంగా పాపం ఆయిల్లాలు ప్రాణాలు నిలుపుకొన్నదట.

ఆ వ్యవహారమంతా ఈ ఇంటిగుట్టు రట్టయిపోయింది. అందరూ ఏదరింపుకోవడం మొదలుపెట్టారట కొన్నాళ్ళకు వెంకట్రామయ్య కుటుంబీకుల దౌర్జన్య దురాగతాలు మరీ మితిమీరిపోవడంతో, నిర్మల అనే ఎదురింటామె రేణుక పుట్టినింటికి, పత్తేవారిపేటకు, కబురుపంపిందట.

ఆ కబురందుకొని ఆదిశేషయ్య ఆదరాబాదరా కొరడావీధికి వెళ్ళేసరికి, రేణుక శల్యావశిష్టమైపోయి, కొన ప్రాణంతో వుందట. ఆమెను ఉదముట్టించాలనే ప్రయత్నంలో ఆమెభర్త తదితరులున్నారట. అప్పుడాయన పోలీసుకు ఫిర్యాదుచేసి, రేణుకను హాస్పిటల్లో చేర్పించాడట.

రేణుక హాస్పిటల్లో కోలుకొని 9 తేదిడిశ్చార్జి అయింది; అప్పుడు క్షేమంగా వుంది. ఆదిశేషయ్య యిచ్చిన రిపోర్టు మీద పోలీసులు వెంకట్రామయ్యను, అతని తండ్రిని అరెస్టుచేసి కోర్టుకు హాజరుపెట్టారు. కోర్టువాళ్ళకు బెయిల్‌యిచ్చింది. రేణుక అత్తగారు మాత్రం పరారయ్యిందట!

మానంది ఎంత దారుణమో! రేణుకను పెళ్ళిచేసుకొన్నప్పుడు వెంకట్రామయ్య అడిగినది తాత్కాలికమట: తర్వాత అది పర్మనెంట్ అయిందిగాబట్టి అదవంగా 10 వేలు కట్నం కావాలంటాడట ఆ ప్రబుద్ధుడు. కట్నం ఎటూ తేలేదుగనుక, విడాకులు తీసుకొని, ఇంకొకపెళ్లి చేసుకోవాలని ప్రయత్నమట. విడాకులకామె ఒప్పుకొనకపోవడంతో ఆమెను హతమార్చడానికి ప్రయత్నించినట్టున్నారు.

మనుషులా, రాక్షసులావీళ్ళు?


యాభయ్యేళ్లుగా ఇంటింటా కన్పిస్తున్న

ఉష ఉత్పత్తుల షో రూం

బాబు అండ్ బాబు ఏజన్సీస్

(రాధాథియేటర్ ఎదుట)

జొన్నలగడ్డవారి వీధి, నెల్లూరు-524001.

వ్యాపారాభివృద్ధి సాధించాలన్నా ఆకాంక్ష

Rtn. డి. సి. హరిబాబు

జెరాక్స్ (ఫోటోస్టేట్)

రాధాథియేటర్ ఎదురుగా, నెల్లూరు.





# స్వాగతం!

సహకార రంగానికి
తలమానికమనదగిన
రాష్ట్ర సహకార కేంద్ర
భూమి అభివృద్ధి బ్యాంకు
అధ్యక్షుడు

## శ్రీ ఆర్. చెంగారెడ్డి

'82 ఆగస్టు 21 తేది

నెల్లూరుకు విచ్చేస్తున్న
శుభతరుణంలో

ఆయనకు
స్వాగతం పల్కుతున్నాము.

ఆనం వివేకానందరెడ్డి
అధ్యక్షుడు

డైరెక్టర్లు,
మరియు
మేనేజరు, సిబ్బంది.

నెల్లూరు సహకార
భూమి అభివృద్ధి బ్యాంకు



# వందనం!

మహానగరాలలో
మనకందకుండా
మనకందుబాటులో లేకుండా
జరిగిపోయే
జాతీయ కబాడీ పోటీలను
నెల్లూరుకు తీసుకొనివచ్చి
ఏ నగరానికీ తీసిపోనివిధంగా
దిగ్విజయంచేసిన

జిల్లాకలెక్టరు
**కుమారి కె. సుజాతారావు** ఐ. ఏ. యస్.,

జిల్లా పోలీసు సూపరింటెండెంట్
**శ్రీ ఎ. హనుమంతరెడ్డి** ఐ. పి. యస్.

నాకు అన్నకన్నామిన్న
**మాగుంట సుధాకరరెడ్డి**

నాకు సన్నిహిత మిత్రుడు
**ఎ. అశోక్ కుమార్ రెడ్డి**

తదితరులకు

## నా హృదయపూర్వక అభినందనలు
## అభివందన నందనాలు!

-వేనాటి చంద్రారెడ్డి
ఉపాధ్యక్షుడు,
సూళ్లూరుపేట పంచాయతి సమితి.
నెల్లూరుజిల్లా.

# ఎందరో సహాయకులు...

9వ జాతీయ స్థాయి కబాడీ
పోటీల నిర్వహణలో
మాకు సహకరించిన
ప్రభుత్వాధికారులకు
ప్రభుత్వ శాఖలకు
చేయూతనిచ్చిన
వితరణ దాన శీలురకు
చేయి కల్పి నిల్చిన
సన్నిహిత మిత్రులకు
మాతో కలసి శ్రమించిన
స్నేహితులకు
క్రమశిక్షణతో మెలిగిన
ప్రేక్షక జనసందోహానికి
కట్టుబాట్లతో మసలిన
క్రీడాకారులకు
ఇంకా ఈ పోటీల దిగ్విజయానికి
ఎన్ని రకాలుగానో శమవంతు
కృషి చేసిన
ఇంకెందరో సహాయకులు...
వారందరికీ

## మా వందనాలు!

నెల్లూరు జిల్లా
కబాడీ అసోసియేషన్

# కబాడీ

(5 వ పేజీ కొరవ)

కొంచెం తగ్గి రాత్రి తేనేమ, ఎంతలేదన్నా రోజూ 1500 మందిదాకా తప్పారి క్రీడాభిమానులు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అంతమంది క్రీడాకారుల్ని వారం రోజులపాటు ఏలోటులేకుండా పోషించడమేగాక, టోర్నమెంట్స్ ఏర్పాటుల్ని సజావుగా జరిపించడమేమీ మాటలా?

అందుకు నెల్లూరు కబాడీ సంఘాన్ని అభినందించితీరాలి. ఎంత శ్రమకోర్చారో ఎంతదబ్బు ఖర్చుచేశారోగాని, పి ఎ ఎం. గ్రౌండ్స్‌లో పక్కనిమిరిస్టేడియం తయారు చేసి మట్టూ వెదుర్కొతో ఎక్కువిగ్యాలరీ ఏర్పాటుచేశారు. ఒకేసారి ఆరుపోటీలు జరిగేట్టు ఆటస్థలాలను తయారుచేశారు. వాళ్ళ కోసం ఏస్వల్పదుర్ఘటనకూడా లేకుండా, ఎంతో క్రమశిక్షణగా టోర్నమెంట్స్ నిర్వహించారు.

తొలిరోజున కలెక్టరు కుమారి సుజాతారావు టోర్నమెంట్స్ ప్రారంభించి, జిల్లా క్రీడామండలి తరఫున ఉత్తమ క్రీడాకారులకు బంగారు పతకాలు యిస్తామని ప్రకటించారు.

చివరిరోజున పైనల్స్- బాలుర విభాగంలో ఆంధ్ర, మహారాష్ట్ర తలపడ్డాయి. ఆట మంచి పట్టుగాసాగింది. రెండుజట్లు దాదాపు సమఉజ్జీలవడంతో టైమైపోయినా ఎవరికీ ఒక్కపాయింట్‌కూడా రాలేదు. మరొక ఐదు నిమిషాలు పొడిగించినా రాలేదు. తర్వాత ఇంకొక ఐదునిమిషాలు పొడిగించగా, అప్పుడు చివరి రెండునిముషాల్లో ఆంధ్రజట్టు మూడు పాయింట్లు చెయ్యకొంది; ఛాంపియన్‌షిప్‌నిలుపుకొంది.

ఆంధ్రజట్టు గెలుస్తూనే, ఆ విజయోత్సాహం మావతిలాల్పిందే! చుట్టూ గ్యాలరీల్లో అనూహ్యంగా నిలబెట్టిన్న జనంలో ఆనందం కట్టలు తెంచుకొన్నట్టయింది.

ఆంధ్రజట్టుకు వై. మధుసూదనరావు (విజయనగరం) కెప్టెన్: ఆటగాళ్ళు - వి. నరసింగరావు, వి ఎస్. సాంబశివరావు, జి అప్పలనరసయ్య (ఎ రి ఐ): వి. భాస్కరరావు డి బాలకృష్ణరావు (శ్రీకాకుళం) డి కె నారాయణ (రిజర్వు).

తర్వాత ఆడవాళ్ళ పైనల్స్. ఆంధ్ర జట్టు బాగా ఆడి. ఐదుపాయింట్లు సంపాదించి ఆ తర్వాత అతివిశ్వాసంతో తప్పులుచేసి వరుసగా పాయింట్లు పోగొట్టుకొంది పశ్చిమ బెంగాల్ ఛాంపియన్‌షిప్ నిలబెట్టుకొంది మన ప్రేక్షకులు స్పోర్టివ్‌గా పశ్చిమ బెంగాల్ విజయానికికూడా సంతోషం తెలియజేశారు, ప్రోత్సహించారు.

ఆడవాళ్ళు చెడుగుడు ఆడడం ఈ విలేఖరి ఎప్పుడూ చూడలేదు. ఈ టోర్నమెంట్స్‌లో అమ్మాయిలు ఆడుతుంటే, అబ్బాయిలు ఆడినట్టేవుంది. అంత ధైర్యంగా నేర్పుగా - మోటుగాకూడా - ఆడారు ఏమైనా ఆడపిల్లలు చెమ్మచెక్కలాడితే అందం చందంగానీ, చెడుగుడు ఆడితే ఏమి అందముంది?

ఆటలమంత్రి శ్రీ బి. రామకృష్ణరాజు బహుమతులు పంచిపెట్టారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన కుమారి శివానీదాస్ మహారాష్ట్రకు చెందిన శ్రీ రాజా అవరే ఉత్తమ కబాడీ ఆటగాళ్ళుగా బంగారు పతకాలు పొందారు. ఎస్. పి. హనుమంతరెడ్డి అధ్యక్షతవహించిన సభలో కలెక్టరు కుమారి సుజాతారావు కబాడీ సంఘానికి ఐదువేలు విరాళాలిచ్చారు.

ఇంతపెద్దయెత్తున, ఇంత క్రమశిక్షణాయుతంగా కబాడీపోటీలు నిర్వహించిన జిల్లా కబాడీసంఘం, ముఖ్యంగా అధ్యక్షుడు శ్రీ అశోక్ రెడ్డి కార్యదర్శి శివభోజరెడ్డి. సూళ్ళూరుపేట సమితి ఉపాధ్యక్షుడు శ్రీ వేనాటి చంద్రారెడ్డి. నెల్లూరులో ఇటువంటి కార్యక్రమమేది జరిగినా 'ముఖ్య పోషకుడు'గా ముందుకొచ్చే శ్రీ మాగుంట మధుకర్ రెడ్డి తదితరులు ప్రశంసనీయులు.

○

## ఇది దోపిడీకాదా?

(5 వ పేజీ కొరవ)

వారడిన ఆరేళ్ళ కాలపరిమితిని మూడేళ్ళకు తగ్గించి సమర్థించాము. దానికి చైర్మన్ వర్గం ఒప్పుకోలేదు ఓటింగు అన్నారు. మునిసిపల్ కాంగ్రెసు అసమ్మతివాదులైన వైస్‌చైర్మన్ వర్గీయులు, మార్క్సిస్టులతో కలిసి చేయెత్తి చైర్మన్ మీద కక్షతీర్చుకున్నారు. తీర్మానానికి 21 ఓట్లువస్తే. కావలసిన 11 మాత్రమే వచ్చాయి చైర్మన్‌కి ఓటు లేదు. అయితే వర్గీయులు కొందరు రాలేదు.

ఇదీ సంగతి దొంగతనం అర్ధణా అయినా ఒకటే రూపాయైనా ఒకటే: ఒకసారి. స్థలాన్ని లీజుకివ్వడం పద్ధతిని వ్యతిరేకించిన వారు మరొకసారి అదెంత తక్కువకైనా ఇవ్వాలని పట్టుబట్టడం సాహసం కదా. ఇదిమాత్రం దోపిడీ కాదా? ఈ స్వార్థమున వత్వం మార్క్సిస్టులలో కూడా చోటుచేసుకోవడం ఇంకా ఘోరం; ఘోరమైన నేరం!

ఈ సమావేశంలోనే, మునిసిపల్ నిధులను ఏవార్డుకెంత పంచాలనే అంశంకూడా చర్చకుతెచ్చారు. అభివృద్ధిచెందిన వార్డులకు రెండేసిలక్షలు, చెందుతున్నవాటికి మూడున్నరలక్షలు. కొత్తగా చేరిన ప్రాంతాలకు ఐదేసిలక్షలు లెక్కన ఇవ్వాలని తీర్మానించారు.

మునిసిపల్ నిధులు బ్యాంకులో వేసుకొని అవసరాన్నిబట్టి, పనిప్రాధాన్యతనుబట్టి నిలువను బట్టి ఖర్చుపెట్టాలిగాని, ఇట్లా వాయిలం పెంచినట్లు పంచడమేమిటి? కౌన్సిలర్ శ్రీ వార్ల పిచ్చయ్యరాయుడు ఈ పద్ధతిని వ్యతిరేకించి. నిరుడు పంచిన నిధులే ఇంకా ఖర్చుచేయలేదని, ఒకరికివ్వనవాటిని ఇంకొకరికి బదిలీచేశారని విమర్శించాడు.

ఈ సమావేశంలో మరొక ముఖ్యమైన తీర్మానం- దర్గామిట్ట జి. వ. హైస్కూలును మునిసిపాలిటీ స్వాధీనంచేసుకోవాలనడం. శ్రీ కె. వి. రాఘవరెడ్డి దీన్ని ప్రవేశపెట్టాడు; ఆమోదముద్ర పడింది.

○



చెమ్మచెక్క కాదు - చెడుగుడు!
17 తేది కబాడీ పైనల్స్‌లో ఆంధ్ర బాలికల జట్టుతో పశ్చిమ బెంగాల్ బాలికల జట్టు.


## హెచ్చరిక

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట పప్పులవీధి 5/104 నెంబరుగల యింటిలో వ్యాపారము చేయు శ్రీ నారాయణ మధు క్రెడిట్ వారి రశీదు పుస్తకము నెం 7 గలది 644 to 700 కనబడుటలేదు. మా కాతాదారులు ఎవరైనను సదరు పుస్తకములోనుండి రశీదులు పొందినచో అవి చెల్లనేరవు ఆ పుస్తకము ఎవరైనను మాకు తెచ్చి యిచ్చినచో వారు తగిన బహుమానము మావల్ల పొందగలరు.

వి.వి. నారాయణరావు : పార్టనర్





••• ఉత్తరక్రియలు

మా అభివృద్ధి కారకుడు, మేమెన్నడూ మరచిపోలేని

మా తండ్రి

దొడ్డవరపు కామాక్షయ్య M. P.

మమ్మువీడి 3-8-82 తేది ఆకస్మికంగా దైవసాన్నిధ్యంపొందిరి. వారి

కర్మక్రతువులు

25-8-82 తేది బుధవారము

ఆత్మకూరులో మా స్వగృహమున జరుగును.

-ప్రభాకరరావు

-శ్రీనివాసరావు


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thirparrjuvari Street. Nellore-1. ( A. P. )